తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
02 జనవరి 2026
పేజీలు : 10
Follow :

## ఉపాధ్యాయ సమస్యలు త్వరలో పరిష్కారం

◆ రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి
◆ పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి



**మక్తల్, జనవరి 01 (జనంసాక్షి) :** ఉపాధ్యాయ రంగ సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం పీఆర్టీయూ టీఎస్ నారాయణ పేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణ కేంద్రంలోని మంత్రి కార్యా లయంలో జిల్లా అధ్యక్షులు వై.జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి వెంకట్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు తిరుపతి ఆధ్వర్యంలో మంత్రి పీఆర్ టీయూటీఎస్ 2026 నూతన సంవ త్సర టేబుల్, వాల్ క్యాలెండర్ ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డికి ఉపాధ్యాయుల సమస్యల పట్ల వారికి పూర్తి అవగాహన ఉందని అన్నా రు. అదేవిధంగా ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు ఉపాధ్యాయ సంఘాల నాయకులతో పీఆర్టీయూ టీఎస్ టీచర్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి తో మాట్లాడుతున్నారని అన్నారు. త్వరలోనే 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, అదేవిధంగా 2003 డీఎస్సీ ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు త్వరలోనే వచ్చేలా, అందరు సంతృప్తి చెందేలా మంచి ఫిట్మెంట్‌తో పీఆర్సీ వచ్చేలా తన వంతుగా ఉపాధ్యాయుల పక్షాన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చకు వచ్చేలా ప్రయత్నం చేస్తానని మంత్రి అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వము పైలెట్‌గా మండలానికి ఒక పాఠశాలలో న్యూ ఎడ్యుకేషన్ పాలసీని ప్రవేశపెట్టబోతుందని మంత్రి అన్నారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంత్రితో అన్ని విషయాలు చర్చిస్తూ ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలు దెబ్బ తినకుండా పీఆర్సీ, డీఏలు పెండింగ్ బిల్లులు వెంటనే వచ్చేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. మక్తల్ మండల శాఖ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, ప్రధాన కార్య దర్శి బాబు, నారాయణ పేట మండలం అధ్య క్షులు ఎం. రఘువీర్, దామర్ గిద్ద మండలం అధ్యక్షులు సత్య నారాయణ రెడ్డి, మాగనూరు మండల అధ్యక్షులు బలరాం, ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, ఉట్కూరు మండల అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి అజయ్, రాష్ట్ర జిల్లా బాధ్యులు నర్సింహా రెడ్డి, విధుర్ కుమార్, సనత్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్, గాయత్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేట జిల్లాను అన్ని రంగాలలో ముందు ఉంచాలి

అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను



**నారాయణపేట జిల్లా బ్యూరో జనవరి 1(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా ను అన్ని రంగాల్లో ముందుంచాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీను అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీనును జిల్లా అధికారులు, ఆర్డీవో రామచందర్ ,ఏవో శ్రీధర్ తాసిల్దార్లు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభా కాంక్షలు తెలియజేస్తూ, పూల మొక్కలను అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, అధికారుల కు,సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ అభివ ృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజల సహకారం కొనసాగాలని, జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించాలని అధికారులకు సూచించారు. నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ ఆరోగ్యం, సుఖసం తోషాలు, శాంతి, సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగుతూ జిల్లా అబివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కోరారు. అనంతరం నూతన సంవత్సరం సందరరేగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అధికారులు నోట్ బుక్కులు పెన్నులు ప్యాడ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తహసీల్దార్ లు వివిధ విభాగాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 37వ రోడ్డు భద్రతా మాసోత్సవాలను ప్రారంభం

రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 01 (జనం సాక్షి)**
జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ 37వ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాల కార్యక్రమాన్ని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతా నినాదాలు, పోస్టర్లతో అలంకరించిన వాహనంను పచ్చ జెండా ఊపి కార్యక్రమాన్ని మిగతా 2లో..



## నిమ్జ్ పనుల వేగవంతం

మౌలిక సదుపాయాల కల్పనకు భూమిపూజ

**ఝరాసంగం,జనవరి1(జనం సాక్షి):** జాతీయ పెట్టుబడుల ఉత్పాదక మండలిలో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంగం,న్యాల్కల్ మండలాలో గల 17 గ్రామాలలో 12858 ఎకరాల అసైన్డ్,ప్రభుత్వ,పట్టా భూమిని సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటి వరకు 7300 ఎకరాల భూమిని సేకరించింది. ఇందులో ఝరాసంగం మండల పరిధిలోని ఛీలెపల్లి తండా వద్ద 3245 ఎకరాల భూమిలో పరిశ్రమలు నెలకొల్పడానికి మిగతా 4లో..

## సామాజిక బాధ్యతగా గుర్తిస్తేనే ప్రమాదాల నివారణ



**- గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ,జనవరి 1 (జనం సాక్షి)**
వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్‌ను వ్యక్తిగత అనుభవంగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించి నప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసో త్సవాలను పురస్కరించుకొని రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను గురువారం కలెక్టర్ తన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాల బారినపడిన వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులు ఇంటి యజమాని మరణిస్తే ఎంత ఆవేదనకు గురవుతారో ఆలోచించాలన్నారు. ఏటా అనారోగ్యాల కారణంగా మరణించే వారి సంఖ్య కన్నా మిగతా 10లో..




## జిల్లా వీరశైవ లింగాయత్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**నాగర్ కర్నూల్ జనవరి 1 (జనంసాక్షి):** నాగర్ కర్నూలు జిల్లా వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం నూతన కమిటీ సభ్యులతో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొండవీరన్న అధ్యక్షతన నాగర్ కర్నూలు జిల్లా నూతన కార్యవర్గం గురువారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా అధ్యక్షులుగా కేంచే గిరిజాశంకర్, ప్రధాన కార్యదర్శిగా కే.రాజేష్ కుమార్, కోశాధికారిగా శంకర్, ప్రచార కార్యదర్శిగా బొమ్మిశెట్టి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా శివశంకర్, ఆనంద్ కుమార్, శెట్టి ప్రసాద్, రాజశేఖర్, విశ్వనాథం సహాయ కార్యదర్శిగా వీరన్న మల్లేష్, వీరేశం, గౌరవ అధ్యక్షులుగా కే జెమిని సురేష్ లు నూతన కార్యవర్గంలో ఈ సంవత్సరం కాలం ఉంటారని ఆయన తెలిపారు. కుల సంఘ అభివృద్ధికి, ఆధ్యాత్మిక, సామాజిక సేవలో ఇతోధికంగా పాల్గొనాలని ఆయన సూచించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందచేత



**చిన్నంబావి జనవరి 1 జనం సాక్షి**
చిన్నంబావి మండల కేంద్రంలోని బెక్కెం గ్రామంలో నీరుకటి నరసింహ కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ వీపనగండ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మందడి చిదంబర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తూర్పుంటి కురుమూర్తి వారి కుటుంబానికి తోడుగా ఉంటామని అధైర్య పడవద్దని కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీ వెంటే ఉంటదని భరోసా ఇచ్చి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు హోటల్ రాముడు, జోగు బిచ్చన్న సాగర్, ఉమేష్ నాయుడు, మాజీ సర్పంచ్ భర్త బండారి కురుమూర్తి, మొద్దు గోవిందు, శేఖర్, డిఎన్ కృష్ణ, బోరెల్లి రాము, నీరుకట్టి కృష్ణయ్య తదితరులు పాల్గొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఎంబి చర్చ్ పాస్టర్ కేవీ పురుషోత్తం మృతి



**నాగర్ కర్నూల్ జనవరి 1 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ ఎంబి చర్చి పాస్టర్, జేసి ట్రెజరర్, ఎంబీ ప్రాపర్టీ డైరెక్టర్, నాగర్ కర్నూలు ఫీల్డ్ చైర్మన్, రిటైర్డ్ ఉపాధ్యాయులు కేవీ పురు షోత్తం(76)గురువారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన ఉపాధ్యాయుడిగా సేవలు అందించారు. ఎంబీ చర్చిఅభివృద్ధి కోసం ఆయన కృషి చేసినట్లు క్రిస్టియన్ సంఘం నాయకులు తెలిపారు. అంత్యక్రియలు శు క్రవారం నాగర్ కర్నూల్ మిషన్ కాంపౌండ్‌లో ఉదయం 11 గంటలకు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

# 37వ రోడ్డు భద్రతా మాసోత్సవాలను ప్రారంభం

అధికారికంగా ప్రారంభించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రవాణా శాఖ ఆధ్వర్యంలో జనవరి 1 నుంచి జనవరి 31 వరకు నెలరోజుల పాటు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రజల్లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించడం, ప్రాంతీయ, జాతీయ రహదారులపై ప్రయాణించే ప్రయాణికులకు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని తెలిపారు రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించక పోవటం వలన ప్రతి సంవత్సరం వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్లు సీటుబెల్ట్ ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత నినాదాలతో కూడిన కరపత్రాలను రెవెన్యూ అదనపు కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆర్. టి .ఓ అధికారి రఘు రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రతి వాహనదారుడు హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్, ట్యాక్స్ రసీదు, బీమా వంటి అవసరమైన పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు నడపనివ్వకూ దదని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డి.టి.ఓ రఘు కుమార్, ఎం.వి.ఐ వాసుదేవ రావు,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రుబీనా పర్వీన్,రఘు బాబు,ప్రవీణ్ కుమార్,రవాణా శాఖ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది,వాహనదారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో నూతన సంవత్సర వేడుకలు



**నాగర్ కర్నూల్ జనవరి 1 (జనంసాక్షి):**
నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో 2026 నూతన సంవత్సర వేడుకలను వైద్యులు సిబ్బంది ఘనంగా జరిపినట్లు ఆస్పత్రి డిప్యూటీ సూపరెంటెంట్ డాక్టర్ వి.శేఖర్ తెలిపారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో అన్ని విభాగాలు వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, ఇతర సిబ్బందితో కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేసి సంబరాలను జరిపారు. ఈ సంవత్సరంలో నాగర్ కర్నూల్ ప్రాంతం లోని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి, ఈ ప్రాంత ప్రజలను ఆరోగ్యం కాపాడుటలో వైద్యులు,నర్సింగ్ ఆఫీసర్లు, ఇతర సిబ్బంది ప్రతి ఒక్కరు రోగులకు సహకరించి తోడ్పాటు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రియాట్రిక్స్ విభాగఅధిపతి డాక్టర్ నరహరి, రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ. రోహిత్, ఆస్పత్రి వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హోటల్స్, షాపులను రైడ్ చేసిన మున్సిపల్ కమిషనర్

**మక్తల్, జనవరి 01 (జనంసాక్షి)**
మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని హోటల్స్, షాపులను మున్సిపల్ కమిషనర్ కె. శ్రీరాములు రైడ్ చేశారు. గురువారం మక్తల్ మున్సిపల్ పరిధిలో హైదరాబాదు రోడ్డు, బస్టాండ్ సర్కిల్‌లోని హోటల్స్, షాపుల్లో ప్లాస్టిక్ రైడ్ నిర్వహించారు. ప్లాస్టిక్‌ను వాడొద్దని షాపు యజమానులకు సూచించారు. వాడిన వారిపై జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ రైడ్‌లో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఇంజనీర్, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.



## పోలీస్ పెట్రోల్ పంపులో పనిచేస్తున్న సిబ్బందికి బోనస్



**నాగర్ కర్నూల్ జనవరి 1 (జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ పోలీస్ పెట్రోల్ పంప్ సిబ్బందికి జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ఐ పీఎస్, నూతన సంవత్సరం సంద ర్భంగా కానుకగా 1000 రూపాయలు బోనస్, ప్రతి నెల జీతం 14000/- రూపా యలు నుండి 15000/- రూపాయలకు పెంచడం జరిగింది. వారితో కేక్ కట్ చేయిం చి వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి, వారి యొక్క విద్యార్హత తెలుసుకొని భవిష్యత్తు లో మీకు పోలీస్ డిపార్ట్మెంట్ అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్పి తో పాటు అడ్మిన్ ఆర్ఐ జగన్, మోటో ఆర్ఐ రాఘవ రావ్, సీసీ బాలరాజ్, పోలీస్ పెట్రోల్ పంప్ ఇంచార్జి గౌస్ బాష ఆర్ఎస్ఐ పాల్గొన్నారు.

## బాల వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయండి

### జిల్లా విద్యాధికారి గోవింద రాజులు



**నారాయణపేట జనవరి 1(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 2 నుంచి విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించే జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా విద్యాధికారి గోవింద రాజులు కోరారు. ఈ ప్రదర్శనలు రెండు రోజుల పాటు నారాయణపేట మండలం జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలజాజాపూర్‌లో నిర్వహించబడుతుందని తెలిపారు. మన విద్యార్థుల ఆలోచనలు, వారి చిన్న చిన్న ప్రయోగాలు, వారి కళ్లలో మెరిసే ఆశ ఇవన్నీ ఒకే వేదికపై కనిపించే ఈ ప్రదర్శన విద్యా రంగంలో ఒక విశేష ఘట్టంగా నిలవనుందన్నారు. విద్యార్థుల ప్రతిభను సమా జానికి చేరవేసేలా ఈ కార్యక్ర మానికి మీ మీడియా సహకా రం ఎంతో కీలకమైనదని అన్నారు. ఈ బాల వైజ్ఞానిక ప్రదర్శనకు మీరు హాజరై, కార్యక్రమ విశేషాలను ప్రజలకు చేరవేస్తూ, విద్యార్థు లను ప్రోత్సహించే ఈ ప్రయత్నానికి జర్నలిస్టులు విలువైన సహకారాన్ని అందించవలసి ందిగా కోరారు. మీ సహకారంతో ఈ కార్యక్రమం మరింత విస్తృతంగా, ప్రభావవంతంగా ప్రజల్లోకి చేరుతుందని విశ్వసిస్తున్నామన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ

**నారాయణపేట జిల్లా బ్యూరో జనవరి 1(జనం సాక్షి):** నూతన సంవత్సరం-2026 సందర్భంగా నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో లోని కానారేన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి నూతన సంవత్సరం వేడుకలను కేకు కోసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులు, అధి కారులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ మాట్లా డుతూ నారాయణ పేట పోలీసుశాఖలో ఎన్నో అను భవాలతో అనుభూతులతో తీపి, చేదు గుర్తులతో 202 5వ సంవత్సరం గడిచిపో యిందన్నారు. ఈ సంవత్సరం అనేది కేవలం తేదీ లో మార్పు మాత్రమే కాదు. అది ఎన్నో అనుభవాలను అను భూతులతో కూడిన జ్ఞాపకం అన్నారు. జిల్లా పోలీసు నూతన సంవత్సర వేల కొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకుని వాటిని సాధించడానికి అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. తద్వారా తెలంగాణ పోలీస్‌కు, జిల్లాకు మంచి పేరు




ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. గత సంవత్సరం జరిగిన అనుభ వాలను నెమరు వేసుకుంటూ అందులో పాఠాలు నేర్చు కుని, పనితీరు మెరుగుపరుచుకుని అదుతేమైన ఫలితాలు సాధించాలని మనసూార్తిగా కోరుకుంటు న్నాను అన్నారు. గత సంవత్సరం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఎలాంటి అవంచనియ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగినం దుకు జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందిం చారు. జిల్లా పోలీసు వైవిధ్య ఫలితమైన విధానాలను అనుసరిస్తూ నేరాలను నియంత్రిం చడంలో సునీషి తమైన దృష్టి పనితీరుతో ప్రజల మన్ననలను అందుకో వాలని అన్నారు. గత సంవ త్సరం చాలా వరకు నేరాలు తగ్గాయని నేరస్తులకు శిక్ష పడడం జిల్లా నుండి మంచి రిజాల్ట్స్ వచ్చినాయని అందుకు బాగా పనిచేసిన పోలీస్ అధికారులను ఎస్పీ అభినం దించారు. రోజురోజుకు పోలీసు శాఖలో కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తున్నాయి. కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను అందిపుచ్చుకోవడంలో ముందుండే పోలీస్ శాఖ ఈ సంవత్సరం కూడా మరిన్ని శక్తి సామర్థ్యాలను మెరుగు పరుచుకుని ప్రజలకు మరింత సేవ చేయాలని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డిఎస్పీ ఎన్ లింగయ్య,సిఐలు శివ శంకర్, రామ్ లాల్, సైదులు,ఆర్ఐలు నరసింహ, విజయ్ భాస్కర్, ఎస్ఐలు, డిపిఓ సూపర్డంట్ శంకర్ లాల్, స్టాఫ్, డిసి ఆర్ బీవ్సాఫ్, ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులు, ఐటీ కోర్ టీమ్ పాల్గొన్నారు.



## ఎస్టియూ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

**నాగర్ కర్నూల్ జనవరి 1 (జనంసాక్షి):** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం తాలూకా కమిటీ ఆధ్వర్యంలో గురువారం నాడు అచ్చంపేట మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ శ్రీనివాసులు ఎస్టీయూ రాష్ట్ర సహ అధ్యక్షులు హన్మంత రెడ్డి, నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు కొత్త శ్రీధర్ రావు లతో కలిసి డైరీ, కాలమానిలను జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్ వారి కార్యాలయం నందు డైరీ, అనుబంధం పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమీషనర్ మురళి ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సతీష్, జిల్లా కౌన్సిలర్స్ అర్జునయ్య, విక్రమ్, అచ్చంపేట అధ్యక్ష కార్యదర్శులు నారాయణ గౌడ్, భాస్కర్ నాయకులు సింగోటం, కె. పాండు, రవీందర్, నరేందర్ రెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన కరపత్రం విడుదల

**నారాయణపేట జనవరి 1(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహం ఏర్పాటు చేయడం కొరకు ఏర్పాటైన విగ్రహ ప్రతిష్టాపన సమితి ద్వారా గురువారం మహంకా ళి దేవాలయంలో కరపత్రం విడుదల చేశారు. త్వరలోనే జిల్లా కేంద్రంలో శివాజీ విగ్ర హం ఏర్పాటు చేయాలని అందుకు అన్ని వర్గాల ప్రజల సహకారాన్ని తీసుకుని ముందుకు వెళ్లాలని సమితి సభ్యులు నిర్ణయించారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నగర సంగ చాలక్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి,పెద్దలు జి కే.కూర్మన్న,రఘురామయ్య గౌడ్, సుదర్శన్ రెడ్డి,కన్న శివ కుమార్, పవన్ లాహెూటి, రఘువీర్ యాదవ్,గడ్డం తిప్ప న్న,పోషల్ వినోద్,విజయ్ సాగర్, శ్రీపాద కులకర్ణి, శ్రవణ్,ప్రవీణ్, నవీన్,అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేదు : ఎఒ

**మల్దకల్ జనవరి 1(జనంసాక్షి)** యాసంగి పంటలకు యూరియా కొరత లేదని మల్దకల్ మండల వ్యవసాయ అధికారి కె రాజశేఖర్ తెలిపారు. మల్దకల్ మండలంలోని రైతుల పంటలకు సరిపడు యూరియా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మల్దకల్ పీఏసీఎస్, ఏఆర్ఎస్కె మల్దకల్, ఏఆర్ఎస్ కే ఎల్కూర్, ప్రైవేట్ ప్రైవేట్ దుకాణాలలో ఎరువులు నిల్వ ఉందని రైతులకి తగినన్ని నిల్వలు ఉన్నాయని రైతులు తప్పకుండా పట్టాదార్ పాసుబుక్, ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకొని రాగలరని తెలిపారు.



## జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన ఆర్ఐ

**నారాయణపేట జనవరి 1(జనం సాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లాలో ఆర్ ఎస్సైగా పని చేసి ఆర్ఐగా పదోన్నతి పొంది గురువారం నారాయణపేట జిల్లా పోలీసు హెడ్ క్వాటర్స్‌లో విజయభాస్కర్ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ నీ పూల మొక్క అందించి



మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ పదోన్నతి పొందిన నూతన ఆర్ఐ విజయభాస్కర్‌కు మూడు స్టార్లు తొడిగి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఉద్యోగ జీవితంలో పదోన్నతి కేవలం గౌరవం మాత్రమే కాదు, మరింత బాధ్యతను పెంచుతుందని ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి అని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్ర మంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హాక్, ఆర్ ఐ నరసింహ పాల్గొన్నారు.

## టీజీఆర్ఎస్ఏ, టీజీటీఏ నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

**నారాయణపేట జిల్లా బ్యూరో జనవరి 1(జనం సాక్షి):** తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(టీజీఆర్ఎస్ఏ)తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ (టీజీటీఏ) ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని గురువారం నారాయణపేట జిల్లా కలెక్టరే ట్ వీడియో కానారేన్స్ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీజీఆర్ఎస్ఏ, టీజీటీఏ యూని యన్ నాయకులు అదనపు కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు చింత రవి, జనరల్ సెక్రటరీ శ్రీకాంత్, తహసీల్దార్ బక్క శ్రీను,ఉపా ధ్యక్షులు రామక్రిష్ణ, హజారే బి,రాణి దేవి,బాలరాజు, తహసీల్దార్ లు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అందుకోవాలి



**మక్తల్, జనవరి 01 (జనంసాక్షి)** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అందుకోవాలని మత్స్య పశుసంవర్ధక యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. నూతన సంవత్సర దినోత్సవం సందర్భంగా వసతి గ ృహ విద్యార్థినులు నూతన సంవత్సరం సంక్రాంతి పర్వదినం సందర్భంగా వారు వేసిన చిత్రలేఖనంను మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డివో అబ్దుల్ ఖలీల్, డిపిఆర్ఓ రషీద్, వెంకటేష్, రాజశేఖర్, బాబు, మాసూమ్, అనితా, సునీత, హాస్టల్ వెలేౌర్ ఆఫీసర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## డిపిఆర్ఓ కార్యాలయంలో ఘనంగా కొత్త సంవత్సర వేడుకలు

**నారాయణపేట జిల్లా బ్యూరో జనవరి 1(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో గురువారం నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను డిపిఆర్ ఓఎం. ఎ రషీద్ జర్నలిస్టులతో కలిసి జరుపుకున్నారు. టియుడబ్ల్యూజే ఎచ్143 యూనియన్ తరపున జిల్లా డిపిఆర్ఓను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేదారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి విలేకరులకు కేక్ తిని పించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం జాతీయ కౌన్సిల్ మెంబర్ వారధి నవీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనంత రాం,యూనియన్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు రాజశేఖర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విష్ణు వర్ధన్,ఎలక్ట్రానిక్ మీడియా వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ సర్గం,అక్రిడేషన్ కమిటీమెంబర్అంబాదాస్,సంతోష్,అర్షద్,శ్రీనివాస్,కృష్ణ, మధు, నర్సింహ, రఫీ,లక్ష్మీకాంత్,తాహిర్,నవాజ్ ,అజర్ పాల్గొన్నారు.





## పేటలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**సదాశివపేట జనవరి 1(జనం సాక్షి)**

నూతన సంవత్సర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో ఎనిమిదవ వార్డులోని ప్రేమ స్వరూపి చర్చ్ ఆవరణలో బిఆర్ఎస్ యువ నాయకుడు కొత్తగొల్ల సోమశేఖర్ సహకారంతో పాస్టర్ డానియల్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చ్ ఆవరణలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతా గోపాల్ హాజరై నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబం అన్ని విధాల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అనంతరం కొత్తగొల్ల సోమశేఖర్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరూ అష్టైశ్వర్యాలు కలిగి ఆయురారోగ్యాలతో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్, చెన్నకర్, మురళి గౌడ్, యాదవ్, హజ్జు, సంఘ పెద్దలు, మహిళలు యువకులు వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తన దాతృత్వాన్ని చాటుకున్న జలాల్పూర్ గ్రామ సర్పంచ్ రంగీ కృష్ణ



**వెల్దుర్తి 1 జనవరి జనం సాక్షి**

కొత్త సంవత్సరం వేల గ్రామంలో ఉన్న పాత చెత్తనంతా స్వఛ్ఛభారత్ కార్యక్రమం ద్వారా యువతను పోగుచేసుకొని పాటల్లో పేరుకుపోయిన చెత్తను జలాల్పూర్ గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రంగి కృష్ణ శుభ్రపరచడం జరిగింది ఎన్నికల హామీలో భాగంగా గ్రామాన్ని జిల్లాలోని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కంకణ భక్తుడయ్యాడు. గ్రామపంచాయతీలో నిధుల కొరత ఉన్నప్పటికీ గ్రామ గ్రామాన యువత ముందుకు వచ్చి చేరుకపోయిన చెత్తనంతా శుభ్రపరచాలని ఆయన పిలుపునిచ్చారు. ఎవరో వచ్చి ఏమో చేస్తారని ఎవరు అనుకోవద్దని మానవసేవే మాధవ సేవ అన్న చందనంగా యువత రోజులో ఒక గంట వారి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో ఇదే విధంగా చేసినట్లయితే గ్రామాలన్నీ ఎల్లవేళల శుభ్రంగా ఉంటాయని ఆయన అన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కొమ్మూరి

**చేర్యాల (జనంసాక్షి) జనవరి 01:** నూతన సంవత్సరం సందరరేగా జనగామ నియోజకవర్గ ఇంచార్జీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం తెలంగాణ ప్రజలకు శుభప్రదంగా, సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు సాగాలని కోరారు.



# వసతి గృహ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ

**సంగారెడ్డి, జనవరి 01 (జనం సాక్షి)**

సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు అందజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, జీవితంలో మంచి స్థానంలో నిలవాలని సూచించారు. ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు,సిబ్బంది, ఉద్యోగ సంఘాల ప్రతి నిధులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ, నూతన సంవత్సరం అందరికీ ఆరోగ్యం, ఆనందం, విజయాలను తీసుకురావాలని ఆకాంక్షిం చారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో బాధ్యతాయుతంగా, అంకితభావంతో పనిచేయాల న్నారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రతి ఒక్కరూ నిబద్ధతతో కృషి చేయాలన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అఖిలేష్ రెడ్డి, వసతి గృహ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## మాజీ డిప్యూటీ స్పీకర్‌కు మెదక్ పట్టణ బిఆర్ఎస్ నేతలు శుభాకాంక్షలు

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 1 (జనం సాక్షి):**

మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఇప్కో డైరెక్టర్ యం. దేవేందర్ రెడ్డి ని గురువారం వారి నివాసం హైదరాబాదులోని కొంపల్లిలో మెదక్ పట్టణ బిఆర్ఎస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా పుష్పగుచ్చం అందజేసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, వీరితోపాటు మాజీ కౌన్సిలర్లు భీమరి కిషోర్,వంజరి. జయరాజ్, ఆర్కే శ్రీనివాస్,సోహెల్, న్యాయవాది జీవన్ రావు, నాయకులు లింగారెడ్డి ప్రభు రెడ్డి, కృష్ణగౌడ్, జుబేర్ అహ్మద్, స్వామి నాయక్ రంజిత్ నాయక్ తదితరులు కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## పిల్లలతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న జిల్లా ఎస్పీ



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 1 (జనం సాక్షి):**

మెదక్ పట్టణంలోని బాల సాధన్‌లో జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు పిల్లలతో కలిసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అక్కడ ఉన్న పిల్లలకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. పిల్లలతో స్నేహపూర్వకంగా ముచ్చటించిన ఎస్పీ వారి చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే భవిష్యత్తులో వారు సాధించాలనుకుంటున్న లక్ష్యాల వివరాలు తెలుసుకొని, మంచి విద్యతో పాటు క్రమశిక్షణ, కష్టపడి చదివే అలవాటు ఉంటే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని పిల్లలకు ప్రోత్సాహం అందించారు. పిల్లల భవిష్యత్తే సమాజ భవిష్యత్తు అని, వారు మంచి పౌరులుగా ఎదగాలంటే విద్యే ప్రధాన ఆయుధమని ఈ సందరరేగా ఎస్పీ తెలిపారు. నూతన సంవత్సరంలో పిల్లలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా చదువులో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, రంగా నాయక్, సీఐలు మహేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నిమ్జ్ పనుల వేగవంతం

వీలుగా మౌలిక సదుపాయాలు కల్పించడానికి టీఎస్ఐఐసీ టెండర్లకు ఆహ్వానించగా హైదరాబాద్కు చెందిన నిర్మాణ సంస్థ ఎస్ఆర్ఆర్ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టెండర్లు దక్కించుకుంది. ఈ ప్రాంతంలో రోడ్లు, విద్యుత్లైన్లు, వాటర్సప్లై, డ్రైనేజ్ నిర్మాణం తదితర మౌలిక సదుపాయాలు కల్పించడానికి గురువారం ఎస్ఆర్ఆర్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, ఎ. శ్రీనివాస్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.



# భీమా కోరేగావ్ వీరులది ఆత్మగౌరవ పోరాటం

**- హుస్నాబాద్‌లో అమర వీరులకు నివాళులు**

**హుస్నాబాద్, జనవరి 1 (జనం సాక్షి):** 1818లో మహారాష్ట్రలోని భీమా కోరేగావ్‌లో పీష్వాల అణచివేతకు వ్యతిరేకంగా అల్పసంఖ్యాకులైన దళిత-బహుజనులు సాగించిన ఆత్మాభిమాన, ఆత్మగౌరవ పోరాటానికి గుర్తుగా గురువారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అమర వీరులకు నివాళులు అర్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భీమా కోరేగావ్ పోరాటం సామాజిక సమానత్వానికి, స్వాభిమానానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. ఆ పోరాటం నేటి తరాలకు స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, జనజాగృతి కళా సమితి అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్ పాల్గొన్నారు. అలాగే దళిత-బహుజన



ప్రజాసంఘాల నాయకులు కొయ్యడ కొమురయ్య, మేకల వీరన్న యాదవ్, ఎనగందుల శంకర్, చిత్తారి రవీందర్, వెన్న రాజు, కండే సుధాకర్, ఎండి హసన్, మరియాల రాజిరెడ్డి, గడిపే సింగరి, బుర్ర వెంకన్న, బోయిని రాజ మల్లయ్య, గసికంటి హరికిషన్, దండి కొమురయ్య, వేల్పుల రాజు, ఎగ్గోజు సుదర్శనాచారి, ఉప్పుల శ్రీనివాస్ చారి, భాస్కరాచారి తదితరులు పాల్గొని అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు.



# పైపులైన్ల ప్రారంభానికి భూమి పూజ

**చేర్యాల (జనంసాక్షి) జనవరి 01 :** గ్రామంలో పైపులైన్ల నిర్మాణానికి గ్రామపంచాయతీ పాలకవర్గం చర్యలు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి తెలిపారు. గురువారం గ్రామంలోని ఐదవ వార్డు సభ్యుడు జూపల్లి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భూమి పూజ కార్యక్రమానికి సర్పంచ్ గ్రామపంచాయతీ పాలకవర్గం హాజరై ప్రారం భించారు. అంతకుముందు పోషమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో అన్ని వార్డుల్లో తాగునీటి సమస్య లేకుండా చేయడమే లక్ష్యంగా పైపులైన్ లు లేని చోట ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కదారి పల్లవి భాస్కర్, వార్డు సభ్యులు అందె లక్ష్మి, సూర అనిత, ఎండి. హైమద్, తాటికొండ శేఖర్, భూమని భాస్కర్, గణపురం బాల నర్సమ్మ, గ్రామ పెద్దలు అల్లెపు జనార్దన్, అందే అశోక్, అనుముల సిద్ధారెడ్డి, అనుముల నర్సిరెడ్డి, మంతపురి సత్తయ్య, సూర సంపత్, బరిగె వేణు, అనుముల రాజశేఖర్ రెడ్డి, కర్రె నర్సిరెడ్డి,కదారి రాజు, ఘనపురం అంజయ్య, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# తూప్రాన్ మున్సిపల్ ముసాయిదా ఓటర్ జాబితా ప్రదర్శన

**- మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి**

**తూప్రాన్ జనవరి 1 (జనం సాక్షి):** తూప్రాన్ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఉదయం మున్సిపల్ ముసాయిదా ఓటర్ జాబితాలో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో పబ్లికేషన్ చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఉదయం 10:30 గంటలకు ముసాయిదా ఓటరు జాబితాలో పబ్లికేషన్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో 16 వార్డులు ఉండగా, 20,427 మంది ఓటర్లు ఓటర్లు ఉన్నారు. మహిళలు 10,100, పురుషులు 10,327 మంది ఓటర్లు ఉన్నారు ప్రాజ ప్రతి నిధులు ఏమైనా మార్పులు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేయాలని కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు మొదటి వార్డులో అత్యధికంగా ఓట్లు ఉండగా రెండవ వార్డులో అతి తక్కువ ఓట్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీకాంత్, రవిశంకర్ రెడ్డి, అకౌంటెంట్ శ్రీనివాస్, భూపతి రెడ్డి, ప్రశాంత్, వార్డ్ ఆఫీసర్స్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 10వ తేదీ వరకు ఓటర్ లిస్టు వార్డుల వారీగా అందుబాటు లో ఉంటాయని తూప్రాన్ మున్సిపల్ ప్రజలు తమ పేరును లిస్టులో తనకి చేసుకోవాలని కోరారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి వెంటనే పాలకవర్గం నియమించాలి





**- బీఆర్ఎస్ డిమాండ్**

**హుస్నాబాద్, జనవరి 1 జనం సాక్షి:** హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి వెంటనే నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం దేవాలయ ఈవో అందుబాటులో లేనందున జూనియర్ అసిస్టెంట్ నీలి కుమారస్వామికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా దేవాలయానికి పాలకవర్గం లేకపోవడం వల్ల సరైన అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. జాతర ఉత్సవాల సమయంలో మాత్రమే తాత్కాలిక ఉత్సవ కమిటీలను ఏర్పాటు చేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. పాలకవర్గం లేకుండా దేవాలయ అభివృద్ధి సాధ్యం కాదని స్పష్టం చేశారు. దేవాలయానికి రోజూ వేలాది భక్తులు వస్తున్నా దర్శన ఏర్పాట్లు సక్రమంగా లేవని, దేవాలయ పరిసరాల్లో పరిశుభ్రత లోపిస్తోందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తరచూ దేవాలయాన్ని దర్శించినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు నూతన పాలకవర్గం నియామకంపై చొరవ చూపడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి పాలకవర్గం ఏర్పాటు విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కనీసం ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి వెంటనే పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కొనసాగితే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మల్కి రెడ్డి, మోహన్ రెడ్డి, యాస శ్రీనివాస్, భూక్యా రాజు నాయక్, దొంతరబోయిన శ్రీనివాస్, మంద జానకిరాం రెడ్డి పాల్గొన్నారు.



# స్టడీ టూర్‌కు.. మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులు

**రాయికోడు, జనవరి 1,(జనం సాక్షి)**
రాయికోడు మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ వినయ్‌తో పాటు పాలకవర్గం సభ్యులు గురువారం మార్కెట్ కమిటీ కార్యాలయం నుండి వివిధ రాష్ట్రాల స్టడీ టూర్‌కి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పది రోజులపాటు టూర్ ప్రోగ్రాం కొనసాగుతుందన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర,గుజరాత్ రాష్ట్రాలలోని మార్కెట్లను,ఆయా రాష్ట్రాల రైతులు పండించిన పంటలను పరిశీలించి ఇక్కడి రైతులకు వివరించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింహులు, పలువురు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఓటర్ లిస్టులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపండి

**- మున్సిపల్ కమిషనర్ ఎస్. నాగేందర్**



**చేర్యాల (జనంసాక్షి) జనవరి 01 :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్, రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆదేశాల మేరకు చేర్యాల పురపాలక సంఘానికి సంబంధించినటువంటి 12 వార్డుల డ్రాఫ్ట్ ఓటర్ లిస్టును వార్డుల వారీగా మున్సిపల్ కమిషనర్ సుంచు నాగేందర్ మున్సిపల్ ఆఫీసు నోటీస్ బోర్డు పెట్టారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. ఓటర్ లిస్టులో ఎవరైనా పేరు తప్పుగా ఉన్నా, అడ్రస్ తప్పుగా ఉన్న, ఒక వార్డుకు సంబంధించిన ఓటరు మరొక వార్డులోకి వచ్చినా ఏమైనా అభ్యంతరాలు ఉంటే మున్సిపల్ ఆఫీస్‌కు వచ్చి సంబంధిత ఓటరు లిఖితపూర్వకంగా తేదీ 1వ తేదీ నుండి 9వ తేదీలోపు ఇవ్వవలసిందిగా తెలిపారు.

# లక్కీడ్రా విజేతకు బహుమతి అందజేత

**సదాశివపేట జనవరి 1(జనం సాక్షి) :** సదాశివపేట పట్టణంలో గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో నూతనంగా ప్రారంభించిన సాయి గణేష్ షాపింగ్ మాల్ యాజమాని రావులపల్లి మల్లికార్జున్, తన కస్టమర్ల కోసం రూ. 1000 రూ పైగా బట్టలు కొనుగోలు చేసిన వారికి లక్కీ డ్రాను ప్రకటించారు. అందులో భాగంగా గురువారం సాయంత్రం లక్కీ డ్రా లో గెలుపొందిన విజేతకు రావులపల్లి మల్లికార్జున్ కుటుంబ సభ్యుల చేతుల మీదుగా టాటా టియాగో కార్ ను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతా గోపాల్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పట్లూరి నాగరాజుగౌడ్, జీర్లపల్లి వెంకటేశం, సాయి గణేష్ షాపింగ్ మాల్ యాజమాన్యం ,సిబ్బంది పాల్గొన్నారు.





## జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులు, అనాధలకు నిత్యవసర సరుకుల పంపిణి

**చేర్యాల (జనంసాక్షి) జనవరి 01:**
చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎవరూ లేని అనాధలకి, వృద్ధులకి వారికి నెలకు కావాల్సిన నిత్యవసర సరుకులు గత మూడు సంవత్సరాల నుంచి నిర్విరామంగా అందజేస్తున్నారు. అనాధల కోసం జయశంకర్ ఫౌండేషన్ చేస్తున్న సహాయానికి గ్రామ ప్రజలు వారిని అభినందిస్తూ ఇలాంటి మంచి కార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ పౌండేషన్ అధ్యక్షుడు జింకల పర్వతాల యాదవ్, పోరెడ్డి అనిల్, గర్నపెల్లి చంద్రం, పోలోజు రాజబాబు, కొక్కొండ వినోద్, పోలోజు శ్రీనివాస్, పాలు అన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**- కాంగ్రెస్ సీనియర్ నేత పోతుగంటి ప్రసాద్**
**- యువకులకు క్రీడాసామగ్రి పంపిణీ**



**చేర్యాల(జనంసాక్షి) జనవరి 01:** యువత క్రీడా రంగంలో రాణించాలని,క్రీడల ద్వారా నైపుణ్యం పెరగడంతో పాటు ఆరోగ్యం మెరుగు పడుతుందని మున్సిపల్ 7 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సీనియర్ నాయకులు పోతుగంటి ప్రసాద్ అన్నారు. చేర్యాల మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు లోని మైసమ్మ,రాజీవ్ నగర్ యూత్ యువకులకు తన స్వంత ఖర్చులతో క్రీడాసామగ్రిని గురువారం అందించారు. ఆయన మాట్లాడుతూ సాంకేతికంగా అధివృద్ధి చెందున్న నేటి సమాజంలో యువకులు చెడు వ్యసనాలు గురి కావద్దని, ఆన్లైన్ గేములు పక్కన పెట్టీ మానసికంగా శారీరకంగా మంచి ఆరోగ్యం ఉండాలంటే క్రీడలపట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆడేపు నరేందర్, కాంగ్రెస్ పార్టీ 4వ వార్డు ఇంచార్జ్ అంబాల బుచ్చిరాములు గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు నీలం సన్నీ, పోలోజు ఆంజనేయులు,ఎర్రోళ్ల భాను, పబ్బోజు రమేష్, బండి గణేష్, మనీష్, సందీప్,శీర్ల మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబా ఆలయంలో అన్నదానం

**పోటెత్తిన భక్తజనం**

**చిన్నశంకరంపేట జనవరి 01(జనం సాక్షి)**
ఆంగ్ల నూతన సంవత్సరం గురువారం పురస్కరించుకొని చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని శిరిడి సాయి ఆలయంలో చిన్న శంకరంపేట ఉపసర్పంచ్ హేమ భాను ప్రసాద్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నూతన సర్పంచ్ కంజ ర్ల చంద్రశేఖర్ తో పాటు పలువురు వార్డు సభ్యులు, పుర ప్రముఖులు పాల్గొని తీర్థ ప్రసాదం స్వీకరించారు. ఈ సందరరేగా సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రతి గురువారం షిరిడి సాయి మందిరం ఆవరణలో ఆలయ కమిటీ అధ్యక్షులు జాల శ్యామ్ కమిటీ సభ్యులు అనిత, వెంకన్న,బుచ్చమ్మ,భారతి,ప్రమీల, కోలుకురి సత్యనారాయణ రెడ్డి నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం అభినందనీయ మన్నారు.



## హుస్నాబాద్‌లో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

**హుస్నాబాద్, జనవరి 1 (జనం సాక్షి):**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని విశ్వకర్మ బంధు మిత్రులు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ అఖిల భారత విశ్వకర్మ పరిషత్ సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం మండల ఉపాధ్యక్షుడు ఉప్పుల శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం తేజ ప్లైవుడ్ హార్డ్వేర్, యూపీవీసీ గ్లాస్, లక్ష్మీ సామీల్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు, మండల అధ్యక్షుడు ఎగ్గోజు సుదర్శనా చారి, విశ్వబ్రాహ్మణ సంఘం మండల కార్యదర్శి కందారపు రాజమౌళి చారి, హుస్నాబాద్ మండలం కుచానపల్లి గ్రామ



వార్డు సభ్యుడు కూరెళ్ళ సంతోష్ చారి హాజరయ్యారు.

అలాగే దేవోజు రాజమౌళి చారి, మీర్జాపురం సత్తయ్య చారి, బండోజు రాజు, కొత్తపెల్లి మహేందర్ చారి, జున్నోజు ప్రవీణ్ చారి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాల్గొన్న నేతలు మాట్లాడుతూ, నూతన సంవత్సరం విశ్వకర్మ సమాజానికి శుభప్రదంగా ఉండాలని, సంఘ ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు.

## ఘనంగా తిమ్మన్న గారి అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు

**మెదక్, జనవరి 1 (జనం సాక్షి):**
నిస్వార్ధ సేవకుడు అభిమాన నాయకుడు మెదక్ మున్సిపాలిటీలోని నాలుగవ వార్డ్ మాజీ కౌన్సిలర్ తిమ్మన్నగారి అనిల్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని గురువారం తారక రామ నగర్ కాలనీ వాసులు యువకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హరిత మిత్ర అవార్డు గ్రహీత జన హృదయ నేత అన్నా అంటే నేను ఉన్నానని చెప్పే నాయకుడు మా అన్న దేవుని కృప ఉండాలని ఆకాంక్షిస్తున్నామని వెల్లడించారు. తారకరామా నగర్ కాలనీలో యువకులను ప్రోత్సహిస్తూ ప్రతి



పండుగను పర్వదినాలను ఆయన ముందు ఉంటే ప్రోత్సహించే తత్వం మా అన్నగారిదని ఆయనకు ఆయనే సాటని అన్నారు. ఈజన్మదిన వేడుకల్లో కాలనీ పెద్దలతో పాటు పలువురు పాల్గొన్నారు.



## తహసిల్దార్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**మెదక్, జనవరి 1 (జనం సాక్షి):**
తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2026వ సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్‌లు గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిజిటిఏ అధ్యక్షుడు మొహమ్మద్ గఫార్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఏవో యునస్, తాసిల్దార్ పాల్గొన్నారు.

## గ్రామ సమైక్య సంఘాలకు సొంత భవనాలు

**- ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్: జనవరి 01 (జనం సాక్షి)**
నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలలో గల గ్రామ సమైక్య సంఘాలకు సొంత భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కలు రాష్ట్రంలోని అన్ని గ్రామ సమైక్య సంఘాలకు సొంత భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. నియోజకవర్గ పరిధిలో ఖేడ్ లో 33,మనూర్‌లో 21,నాగల్గిద్దాలో 17,సిర్గాపూర్‌లో 17,పెద్దశంకరంపేట్ లో 10,కంగ్టిలో 28,కల్హేర్ లో 17 మొత్తం 143 భవనాలు నిర్మించనున్నాము అన్నారు. ఒక్కొక్క భవనానికి రూ.10లక్షలు, మరుగుదొడ్ల నిర్మాణానికి మరో 2లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుంది అన్నారు.ఖర్చు పెరిగితే ఎమ్మెల్యే కోట కింద లేదా



కొనుగోలు కేంద్రాల వద్ద గల కమిషన్ డబ్బులు వెచ్చించి భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలి అన్నారు. నూతన సర్పంచులు భవనాల నిర్మాణాల కు తీర్మానం చేయించాలని,గ్రామాల అభివ ృద్ధిలో భాగస్వామ్యం కావాలి అన్నారు.భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని ఒకవేళ ప్రభుత్వ స్థలం లేకపోతే నిరూపయోగంగా ఉన్నటు వంటి పల్లెప్రక ృతి వనాలు లేదా క్రీడాప్రాంగాణాల స్థలంలో భవనాలు నిర్మించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ తాజా మాజీ వైస్ దారం శంకర్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుతాహెర్, నాయకులు యాదవరెడ్డి, రహీం, హన్మండ్లు, డానియల్, ఆయా మండలాల ఏపిఎంలు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కొంగొత్త ఆశలతో .. మొక్కులు చెల్లించి

## ఏడుపాయల్లో జనవరి 1 రద్దీ

**పాపన్నపేట, జనవరి 1 (జనంసాక్షి) :**
కొంగొత్త ఆశలతో .. కొత్త ఆశయాలతో జిల్లా వాసులు నూతన సంవత్సరం లోకి అడుగుపెట్టారు. 2026 నూతన సంవత్సరం జనవరి 1 న ఆలయాలు భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం గురువారం భక్తులతో జనసంద్రమైంది. జీవన ప్రయాణం సంతోషాలతో సాగాలని జిల్లా లోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో దుర్గామాత దర్శనానికి తరలివచ్చారు. ముందుగా అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నదీపాయలో,చెక్ డ్యామ్ లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. మాతకు పలు మొక్కులు చెల్లించారు. పలువురు భక్తులు వాహనాలకు పూజలు నిర్వహించారు. దీవించమ్మ .. వనదుర్గమ్మ తల్లి అంటూ భక్తులు వేడుకున్నారు.



## నైన్ జలాల్పూర్‌లో రూ.3.5 లక్షల సొత్తు చోరీ

**మెదక్ జనవరి 1 (జనం సాక్షి):**
తాళం వేసిన ఇంటి గొల్లెం పగలగొట్టి సుమారు మూడున్నర లక్షల రూపాయల బంగారు, వెండి ఆభరణాలతోపాటు నగదు చోరీ అయిన సంఘటన మెదక్ జిల్లా కొల్చారం మండలం నైన్ జలాల్ పూర్ లో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారందగ్గు ఏసు కుటుంబీకులు ఇంటికి తాళం బంధువుల ఇంటికి వెళ్ళారు. బుధవారం రాత్రి ఇంటి తాళాలు పగలగొట్టిన గుర్తుతెలియని దొంగలు రెండు తులాల బంగారు నెక్లెస్, 50 తులాల వెండి కాలకడియాలతో పాటు 46 వేల



రూపాయల నగదు ఎత్తుకెళ్లారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్ఐ అహ్మద్ మొయినుద్దీన్, ఏఎస్ఐ సుధాకర్ సంఘటనాస్థలికి చేరి దర్యాప్తు ప్రారంభించారు.

# జిల్లా కలెక్ట శుభాకాంక్షల వెల్లువ





**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 1 (జనం సాక్షి):** కొత్త సంవత్సరం ను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు మరియు వాళ్ళ సిబ్బంది పలువురు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, ప్రజలు గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద ఎత్తున దుప్పట్లు అందించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు, కార్యాలయ సిబ్బంది కలిసి విద్యార్థుల చలి నుండి రక్షణ పొందే దుప్పట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సమష్టి కృషితో మెదక్ జిల్లా అభివృద్ధిలో మరిన్ని మైలురాళ్లు రాష్ట్రస్థాయిలో ఆదర్శ జిల్లాగా నిలవాలన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా 2025 సంవత్సరంలో సాధించిన పురోగతి, మిగిల్చిన మధురస్మృతులు, విజయాలను వాటి సాధన కోసం అంకితభావంతో కృషి చేసిన అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరికీ కలెక్టర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కొత్త సంవత్సరం 2026 జిల్లావాసులందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజలు చేపట్టిన ప్రతి కార్యం నిర్విఘ్నంగా విజయవంతం కావాలని, సమష్టి కృషితో మెదక్ జిల్లా అభివృద్ధిలో మరిన్ని మైలురాళ్లు అధిరోహించి, రాష్ట్రస్థాయిలో ఆదర్శ జిల్లాగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం మరింత ఉత్సాహంతో అధికారులు పనిచేసి... ప్రభుత్వ పథకాల ఫలాలు చివరి గడపకు చేరేలా చూడాలన్నారు. నూతన సంవత్సరం అందరికీ కొత్త ఆశలు, నూతన ఉత్సాహం, మరిన్ని విజయాలను అందించాలని కలెక్టర్ తన సందేశంలో పేర్కొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 1 (జనం సాక్షి):** రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు.మెదక్ ఆర్టీసీ బస్సు డిపోలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా మహోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా అనేక విలువైన ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. మాసోత్సవాల సందర్భంగా జిలా వ్యాప్తంగా అవగాహన ర్యాలీలు, సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు, స్కూల్-కళాశాలలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ తప్పనిసరి, మద్యం సేవించి వాహనాలు నడపరాదు, వేగ నియంత్రణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా యువత, పనిచేసే వర్గం ప్రభావితమవుతున్న నేపథ్యంలో, వారు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు అదనపు కలెక్టర్ సూచించారు. పాదచారులు కూడా రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమాల అమలులో పోలీస్ శాఖ, రవాణా శాఖ, విద్యా శాఖ, ఆరోగ్య శాఖతో పాటు స్వఛరేద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖ, పోలీస్ అధికారులు, రవాణా శాఖ అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ డిపోలో రోడ్డు భద్రత మాసోత్సవాల ప్రారంభం



**హుస్నాబాద్, జనవరి 1 (జనం సాక్షి):** హుస్నాబాద్ ఆర్టీసీ డిపోలో జనవరి 1, 2026 రోజున రోడ్డు భద్రత మాసోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకన్న గారి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత కలిగి ఉన్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా వింటర్ సీజన్‌లో పొగమంచు పరిస్థితులను గమనిస్తూ, ఎదుటి వాహనాల ను జాగ్రత్తగా పరిశీలిస్తూ వాహనాలు నడపాలని సూచించారు.

డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం పూర్తిగా నిషేధమని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బస్సులు నడపాలని తెలిపారు. అలాగే డ్యూటీకి డ్యూటీకి మధ్య సరైన విశ్రాంతి తీసుకోవడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. అనంతరం ప్రమాద రహిత సేవలు అందించిన సీనియర్ డ్రైవర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్వైజర్ మురళీ, గ్యారేజ్ సూపర్వైజర్ పోచయ్య, టీఐ-3 తిరుపతి, డిపో ఏడీసీలు మహేందర్, రాజిరెడ్డి, మోహన్, స్వామి, సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు మెకానిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజలందరూ ఆనందంగా సుఖ సంతోషాలతో,పాడి పంటలతో ఉండాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 1 (జనం సాక్షి):** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్‌ను ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ప్రత్యేకపూజ కార్యక్రమాలు నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు ఆలయ అధికారులు, అర్చకులు ఉన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని భగవంతుని ప్రార్థించినట్లు చెప్పారు.

# పట్టుబడిన 16 మంది మందు బాబులు

## - జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్




**సంగారెడ్డి, జనవరి 01 (జనం సాక్షి)**
31 డిసెంబర్ అర్ధ రాత్రి మద్యం సేవించి వాహనాలు నడిపిన 167-మంది మందు బాబులను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టి, జైలుకు తరలించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా యంత్రాంగం అంతా కట్టుదిట్టమైన భద్రత పరమైయాన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కేవలం నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ కొన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. అందులో సైబర్ నేరాల గురించి మాదకద్రవ్యాల దుర్వినియోగం గురించి ట్రాఫిక్ నియమాల గురించి, ఉమెన్ సేఫ్టీ గురించి జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగమై సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖలో ఇప్పటికే ఏర్పాటు చేసిన ఎస్-న్యాబ్ ద్వారా సతాలీతాలను రాబట్టడం జరిగిందని. అదేవిధంగా ఎస్-న్యాబ్ పనితీరు మరింత మెరుగుపరిచి జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చడంలో కృషి చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా ప్రజలు మీ చుట్టూ జరిగే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు మీ దృష్టికి వస్తే వెంటనే సంగారెడ్డి జిల్లా నార్కోటిక్ అనాలసిస్ బ్రాంచ్ నెంబర్ 8712656777 కు సమాచారం అందించవలసిందిగా జిల్లా ప్రజలను కోరడం జరుగుతుంది. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయన్నారు.

సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ సిబ్బందితో కలసి కేక్ కట్ చేసి, గడిచిన సంవత్సరానికి వీడ్కోలు చెపుతూ.. నూతన ఆశయాలతో కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలకాలని ఆకాంక్షిస్తూ సంగారెడ్డి జిల్లా ప్రజలకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లాలో పోలీసు యాక్ట్ అమలు : జిల్లా ఎస్పీ

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 1 (జనం సాక్షి):**



జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా జనవరి 01 నుండి 31 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ - 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. ఈ సమయంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఏవిధమైన ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే ప్రజల/ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, అశాంతి స ృష్టించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల నిర్వహణలో ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## క్రీడల్లో రాణించాలి : సర్పంచ్




**మాగనూరు జనవరి 1 (జనం సాక్షి)**

యువకులు క్రీడల్లో రాణించాలని సర్పంచ్ ముద్దు రాములు అన్నారు, గురువారం మండల పరిధిలోని కోల్పూర్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ ముద్దు రాములు యువకులకు క్రికెట్ కిట్ అందజేశారు. అనంతరం మండల ప్రాథమిక పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు ఉపాధ్యాయ బృందానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ లింగం, మాజీ సర్పంచ్ వెంకటేష్, బీఎస్పీ మక్తల్ నియోజకవర్గం కన్వీనర్ పీవీ నరసింహ, వార్డ్ మెంబర్ పోతుల రాము, హుస్సేనప్ప, యువకులు బంగి రాకేష్, పెద్దరాజు, చిన్న రాజు, వడ్డే మహదేవ్, బంగి నవీన్ కుమార్ ప్రధానోపాధ్యాయులు తిమ్మప్ప డాక్టర్ తేజస్విని ఆశ వర్కర్లు విద్యార్థినీ విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో మున్సిపల్ డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ ప్రచురణ

**హుస్నాబాద్ జనవరి 1 జనం సాక్షి:** హుస్నాబాద్ పురపాలక సంఘానికి సంబంధించిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్టును వార్డుల వారీగా గౌరవ కమిషనర్ తాటి మల్లికార్జున్ గౌడ్ గారు మున్సిపల్ కార్యాలయ నోటీస్ బోర్డులో ప్రచురించారు. ఈ డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో ఎవరికైనా పేరు తప్పుగా ఉండినా, చిరునామా తప్పుగా నమోదై ఉన్నా, లేదా ఒక వార్డుకు చెందిన ఓటరు మరొక వార్డులో నమోదై ఉన్నట్లయితే, సంబంధిత ఓటర్లు స్వయంగా మున్సిపల్ కార్యాలయానికి వచ్చి లిఖితపూర్వకంగా తమ అభ్యంతరాలను తేదీ 01.01.2026 నుండి 09.01.2026 లోపు సమర్పించాలని కమిషనర్ గారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# గుంతల రోడ్డును వెంటనే మరమ్మతులు చేయాలి

### - బీజేపీ హుస్నాబాద్ పట్టణ పార్టీ డిమాండ్



**హుస్నాబాద్ జనవరి 1 జనం సాక్షి:** హుస్నాబాద్ పట్టణంలోని సబ్‌స్టేషన్ సమీపంలో హుస్నాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారిపై ఏర్పడిన భారీ గుంతలను వెంటనే పూడ్చి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని బీజేపీ హుస్నాబాద్ పట్టణ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు నాయకులతో కలిసి గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, గత మూడు నెలల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి, నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళ వాహనాలు గుంతల్లో పడటంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆర్ అండ్ బి అధికారుల తాత్సారం, నిర్లక్ష్యం వల్ల వాహనాలు తీవ్రంగా దెబ్బతిని మెకానిక్ షెడ్‌లకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని విమర్శించారు. హుస్నాబాద్ శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ నిత్యం ఇదే మార్గంలో ప్రయాణిస్తున్నప్పటికీ, వాహనదారుల ఇబ్బందులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సంఘ్ నియోజకవర్గ ఇన్‌చార్జి కవ్వ వేణుగోపాల్ రెడ్డి, బీజేపీ హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారి, బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రామవరం ఏడో వార్డులో తాగునీటి సమస్యకు పరిష్కారం





**హుస్నాబాద్ జనవరి 1 జనం సాక్షి:** రామవరం గ్రామంలోని ఏడో వార్డులో తాగునీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల సమస్యను నూతన గ్రామ సర్పంచ్, ఏడో వార్డు సభ్యురాలు బోనగిరి నిర్మల గారి ఆధ్వర్యంలో బోరు మోటర్ ఏర్పాటు చేసి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మ శ్రీశైలం, ఉప సర్పంచ్ లింగాల కనకయ్య, సొసైటీ డైరెక్టర్ బుర్ర ప్రభాకర్ గౌడ్, వార్డు మెంబర్లు మెరుగు సురేష్, లింగాల ఎలేంద్ర రాజు, మధుసూదన్ రెడ్డి, స్రవంతి ప్రకాష్ రెడ్డి, బోనగిరి ఐలయ్య, జాతరగొండ రమేష్, ఆరె అశోక్, ఎండీ బషార్, పంగ రాకేష్, శేరి కనకయ్య, శ్రీధర్ రెడ్డి, లింగాల రాజయ్య, తిరుపతి, భాస్కర్, ఎండీ హాజీ, సాదు మైపాల్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదు



**: ట్రాఫిక్ ఎస్ఐ డి. శ్రీనివాస్**

**హుస్నాబాద్ జనవరి 1 జనం సాక్షి:** ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ట్రాఫిక్ ఎస్ఐ డి. శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలో తోపుడు బండ్లపై కూరగాయలు అమ్మే వ్యాపారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. రోడ్డుపై కూరగాయలు విక్రయిస్తే జరిమానాలు విధిస్తామని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లకు నిబంధనలపై అవగాహన కల్పిస్తూ, తప్పనిసరిగా డ్రెస్ కోడ్ పాటించాలని, ఎక్కడపడితే అక్కడ ఆటోలను నిలపరాదని తెలిపారు. ఓవర్‌లోడుతో ప్రయాణిస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. పట్టణం 24 గంటలు ట్రాఫిక్ నిఘాలో ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘించిన ఆటో డ్రైవర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. లైసెన్స్ కలిగి, డ్రెస్ ధరించి మాత్రమే ఆటో నడపాలని సూచించారు. రోడ్డుపై ఏర్పడిన తోపుడు బండ్లను తొలగించగా, కూరగాయలు అమ్మేవారు రోడ్డుపై విక్రయిస్తే జరిమానాలు విధిస్తామని మరోసారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఎస్ఐ, ట్రాఫిక్ ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉల్లాసంగా.. నూతన సంబరాలు



**నారాయణపేట జనవరి 1(జనం సాక్షి):** 2025 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కొత్త ఆంగ్ల సంవత్సరాదికి జిల్లా ప్రజలు స్వాగతం పలికారు. నారాయణపేట జిల్లాలో బుధవారం అర్ధరాత్రి నుంచి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. యువకులు, విద్యార్థులు, బేకరిలో కొనుగోలు చేసిన కేకులను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ఆనందోత్సాహలతో హ్యాపీ న్యూ ఇయర్ అంటు కేరింతలు కొడుతూ ఆటపాటలతో ఉత్సాహంగా న ృత్యాలు చేస్తూ సందడి చేశారు. నూతన సంవత్సరం



సందర్భంగా కేకులు, మద్యం, మాంసం విక్రయాలు జోరందుకున్నాయి. అయా దుకాణాలు కొనుగోలుదా రులతో రద్దీ కానవచ్చింది. అర్ధరాత్రి ప్రణాళిక ప్రకారం కేకులు కట్ చేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. దూర ప్రాంతాల్లో ఉన్న స్నేహితులకు, బంధువులకు మొబైల్ ఫోన్ ద్వారా న్యూ ఇయర్ విషెస్ చెప్పారు. నారాయణపేట మండలం, సింగారం గ్రామంలోని ఇమ్మాన్యుయేల్ చర్చిలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ లో భాగంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే గురువారం ఉదయం నుంచి జిల్లాలోని ప్రధాన ఆలయల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి భగవంతుని దర్శించుకున్నారు. దీంతో అయా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

# ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు



**– సిఎంకి శుభాకాంక్షలు తెలిపిన నీలం మధు**

**పటాన్చెరు జనవరి 01(జనంసాక్షి)**
2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించి న్యూ ఇయర్ విషెస్ తెలిపారు. పటాన్ చెరు ప్రాంతంలో రెండు జిహెచ్ఎంసి సర్కిల్ కార్యలయాలతో పాటు రెండు నూతన పోలీస్ స్టేషన్లను మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో డివిజన్ల అభివృద్ధితో పాటు నూతన మున్సిపాలిటీలకు నిధులు అందించాలని విజ్ఞప్తి చేశారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో రానున్న మున్సిపల్, స్థానిక ఎన్నికలు, జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కష్టపడి అత్యధిక స్థానాలను గెలవాలని నీలం మధుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో అత్యధిక స్థానాలు గెలిచే విధంగా అందరం కలిసి కట్టుగా కృషి చేస్తామని నీలం సీఎంకి తెలిపారు.

**మాజీ మంత్రి హరీష్కు అభినందనల వెల్లువ**



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 1 (జనం సాక్షి):**
నూతన సంవత్సరం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావును గురువారం పలువురు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిశారు. మెదక్ మున్సిపల్ మాజీ చైర్మెన్ ఆరేళ్ళ మల్లిఖార్జున్ గౌడ్, సీనియర్ నాయకులు ఆకిరెడ్డి క్రిషా?రెడ్డి, న్యాయవాధి జీవన్ రావు లు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

**కేటీఆర్, హరీష్ రావును కలిసి ఎమ్మెల్యే**





**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి1 (జనం సాక్షి) :**
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావును నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంగ్ల నూతన సంవత్సరాదిని పురస్కరించుకొని వారికి ఎమ్మెల్యే శాలువాలు కప్పి పుష్ప గుచ్ఛం అందజేసి సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

**ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు**



**మెదక్ జనవరి 1 (జనం సాక్షి) :** నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ని కొల్చారం మండల బిఆర్ఎస్ నేతలు హైదరాబాదులోని వారి స్వగృహంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొల్చారం మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు, పైతర సర్పంచ్ యాబన్నగారి రవితేజ రెడ్డి, తుక్కాపూర్ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డిని కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఖాన్ దొడ్డి సర్పంచ్‌కు ఘన సన్మానం**



**కృష్ణ జనవరి1 (జనం సాక్షి):**
కృష్ణ మండలం ఖాన్ దొడ్డి గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా నూతనంగా గెలిచిన సర్పంచ్ సంగోళ్ళ వెంకటేష్, ఉపసర్పంచ్ దుకాణం శ్రీనివాస్ లను గ్రామ పంచాయతీ కార్యాలయంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పుంజనూర్ ఆంజనేయులు గురువారం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి దిశగా ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల విశ్వాసానికి అనుగుణంగా పని చేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సగరం రమేష్, గొల్ల నరేష్, బాల్దాస్ శ్రీనివాస్, తంగిడి అనిల్ కుమార్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

**సంవత్సరం వేడుకలు జరుపుకున్న జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ,జనవరి1(జనం సాక్షి)**
ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సరైన విధంగా వినియోగించుకొని కష్టపడి చదువుకోని ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. గురువారం పట్టణంలోని చింతల్ పేట్‌లోని షెడ్యూల్డ్ కులాల ప్రభుత్వ బాలుర ఆనంద నిలయం వసతి గ ృహం మరియు సాంఘిక సంక్షేమ



సమీకృత బాలల వసతి గ ృహంలో నూతన సంవత్సరం వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థులతో కలెక్టర్ సహృదయ పూర్వకంగా ముచ్చటించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ల్లిదండ్రుల కృషిని వృథా చేయకుండా చదువుపై పూర్తిగా ద ృష్టి పెట్టాలని,ప్రతి విద్యార్థి రోల్ మోడల్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమలో జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి నిశిత,బిసి సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా,వార్డెన్లు శ్రీను,మధు, రామకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

**జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు**

**- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు**



**గద్వాల నడిగడ్డ,జనవరి 1 (జనం సాక్షి)**
జోగుళాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సరం–2026 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అందరూ నూతన సంవత్సరంలో సుఖసంతోషాలు, ఆరోగ్యం, సిరిసంపదలతో ఉండాలని మనసూర్తిగా కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. పబ్లిక్‌కు జవాబుదారీతనంతో వ్యవహరించడం పోలీస్ బాధ్యత అని, సీనియర్ అధికారులుగా ప్రజల అంచనాలను అందుకునేలా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.శంకర్, గద్వాల డిఎస్పీ వై. మొగులయ్య,ఏఆర్ డిఎస్పీ నరేందర్ రావు, ఏవో సతీష్ కుమార్, ఆర్ఐలు వెంకట్,హరీష్, గద్వాల్ ,అల్లంపూర్, శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు టంగుటూరి శ్రీను, రవిబాబు, టాటా బాబు,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రవి, భరోసా ఎస్సై తారక,ఐటీ సెల్, సైబర్, డి సి ఆర్ బి, స్పెషల్ బ్రాంచ్, క్లూస్ టీమ్ తదితర విభాగాల అధికారులు, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.





## తపస్ మక్తల్ మండల అధ్యక్షుడిగా నరసింహ

**మక్తల్, జనవరి 01 (జనంసాక్షి)**



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మక్తల్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని మక్తల్ పట్టణంలోని కాకతీయ స్కూలులో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మక్తల్ మండల అధ్యక్షుడుగా ఉన్న బొమ్మనపాడు రవీందర్ ను నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందున ఆయన స్థానంలో మక్తల్ మండల అధ్యక్షుడిగా గుడిగండ్ల నరసింహ, గౌరవ అధ్యక్షులుగా ఆత్మూర్ నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎన్నికల పరిశీలకులుగా వి.భీమ్ రెడ్డి, వెంకట రాములు వ్యవహరించగా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తపస్ మక్తల్ మండల ఉపాధ్యక్షులుగా ప్రహ్లాద్, రామాంజనేయులు, వీణ ఎన్నికవగా, సహాయ కార్యదర్శులుగా వనజ, రాజాంజనేయులు, శివజ్యోతి, మండల సమన్వయకర్తలుగా జి.నరేష్, రాములు, రాము గౌడ్, కోశాధికారిగా అనిల్ రెడ్డి, మీడియా ఇన్చార్జిగా సురేష్, కాంప్లెక్స్ కన్వీనర్లుగా రవీందర్ రెడ్డి, జగదీష్, సౌమ్య, ప్రవర్ధన్, ప్రకాష్, స్వప్న, మదన్, శివరాజ్, మానస ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు ఆత్మూర్ నర్సిరెడ్డి, అధ్యక్షులు నరసింహ మాట్లాడుతూ తమకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ ఉపాధ్యాయుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం తాము అహర్నిశలు కృషి చేస్తామన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీ అభయుడి ఆలయం



**ఊర్కొండ జనవరి 01, (జనం సాక్షి)**
మండల పరిధిలోని ప్రసిద్ధి చెందిన ఊర్కొండపేట శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం రోజు నూతన సంవత్సరం సందర్భంగా ఆలయానికి వేలాదిగా భక్తులు రావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. ఆలయ ప్రాంగణం మొత్తం జనంతో కిక్కిరిసింది. భక్తుల రద్దీ ఎక్కువ అవడంతో స్వామివారిని దర్శించుకోవడానికి గంటల తరబడి క్యూలైన్లో వేచి చూడాల్సి వచ్చింది.స్థానిక ఎస్సై కృష్ణ దేవ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు కట్టుదిట్టంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పకడ్బందీగా విధులు నిర్వహించారు. ఈవో సత్య చంద్రారెడ్డి, చైర్మన్ నారెడ్డి సత్యనారాయణ రెడ్డి ,పాలక మండలి సభ్యులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు అవకతవకలపై వ్యక్తి పైన కేసు నమోదు

**వీపనగండ్ల, జనవరి 1 (జనం సాక్షి)**



వీపనగండ్ల మండల పరిధిలోని గోపల్ దిన్నె గ్రామంలో గత నాలుగు రోజులుగా ఐకెపి మహిళా సమైక్య ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు అవకతవకల పైన ట్యాప్ డేటా నమోదు చేసే జగదీశ్వర్ పైన కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై తెలిపారు. ఏపిఎం అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మహిళ సమాఖ్య సభ్యులను మోసగించి వడ్లను మిల్లర్లకు అమ్మకుండానే ట్రక్కు రసీదులను చింపుకొని 14 లక్షల రూపాయలు వివిధ అకౌంట్లో జమ చేసినట్లు తేలడంతో వ్యక్తి పైన కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఉపకార వేతన దరఖాస్తుల గడువు పొడగింపు

**- జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి నుషిత**

**గద్వాల నడిగడ్డ,జనవరి 1 (జనం సాక్షి)**

2025-26 విద్యా సంవత్సరానికి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతన దరఖాస్తుల గడువు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి నుషిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ, హైదరాబాద్ వారి ఆదేశాను సారం జోగుళాంబ గద్వాల జిల్లా పరిధిలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకునే గడువును మార్చి 31 వరకు పొడిగించడం జరిగిందని తెలిపారు.ఈ నేపథ్యంలో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన పోస్ట్ మెట్రిక్ కోర్సులు చదువుతున్న ఫ్రెష్, రెన్యువల్ విద్యార్థినీ, విద్యార్థులు,తమ అర్హతను బట్టి http://www. epass.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ప్రైవేట్ కళాశాలల యాజమాన్య ప్రతినిధులు, తమ కళాశాలలలో చదువుతున్న విద్యార్థుల వివరాలను డిజిటల్ కీ ద్వారా తప్పనిసరిగా నమోదు చేసి,సంబంధిత దస్త్రాలను జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివ ృద్ధి కార్యాలయానికి పంపవలసిందిగా సూచించారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బలిజ సంఘం జిల్లా ప్రచార కార్యదర్శిగా శ్రీనివాసులు

**వెల్దండ జనవరి 01 (జనంసాక్షి) :**

రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం నాగర్ కర్నూల్ జిల్లా ప్రచార కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు బొమ్మిశెట్టి శ్రీనివాసులు నియమితులయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొండ వీరన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధ్యక్షులుగా కేంచ వీరన్న, ప్రధాన కార్యదర్శిగా రాజేష్ కుమార్, కోశాధికారిగా శంకర్ తో పాటు జిల్లా ప్రచార కార్యదర్శిగా శ్రీనివాసులు ఎన్నిక య్యారు. సహాయ కార్యదర్శిగా దేవరశెట్టి విశ్వనాథం, పోలె వీరేశం, గౌరవ సలహాదారు శాంతి వీరభద్రయ్య లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగ బలిజ సంఘం తరపున లింగాయత్ సమస్యలపై ముందుకు వెళ్తామని తెలిపారు.

# మృతుని కుటుంబానికి రావుల ఆర్థిక సహాయం

**వనపర్తి బ్యూరో జనవరి 1 జనంసాక్షి**

వనపర్తి మండలం, చందాపూర్ గ్రామంలో నిన్న సాయంత్రం బిఆర్ఎస్ కార్యకర్త పుల్లరి తిమ్మయ్య మ ృతి చెందినాడు. ఇట్టి విషయం కార్యకర్తల ద్వారా తెలుసుకున్న మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి మృతుని భార్య పుష్పమను చరవాణిలో మాట్లాడి పరామర్శించారు, భవిష్యత్తులో అండగా ఉంటానని ఆమెకు మనోధైర్యం కల్పించారు. చందాపూర్ గ్రామ సర్పంచ్ మహేందర్ యాదవ్ ద్వారా ఆమెకు 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఉపసర్పంచ్ నరేందర్, మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి , టిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యనారాయణ, బాలస్వామి, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ అభయుడిని దర్శకున్న ఎస్సై దంపతులు

**ఊర్కొండ జనవరి 01, (జనం సాక్షి)**

మండల పరిధిలోని ఊర్కొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయాన్ని స్థానిక ఎస్సై క ృష?దేవ దంపతులు గురువారం దర్శించుకున్నారు. నూతన సంవత్సర సందర్భంగా ఆలయానికి వచ్చిన దంపతులను అర్చకులు, ఆలయ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, ఈ వో సత్య చంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ అమరచింతల శ్రీనివా సులు, పాలక మండలి సభ్యులు ఎస్సై దంపతులకు శాలువాతో సన్మానించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## జోగుళాంబ గద్వాల ఎస్పీ శ్రీనివాసరావుకు సెలక్షన్ గ్రేడ్‌కు పదోన్నతి

**గద్వాల నడిగడ్డ,జనవరి 1(జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర 2013 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న టి. శ్రీనివాసరావుకి జూనియర్ అడ్మినిస్ట్రే టివ్ గ్రేడ్ నుండి సెలక్షన్ గ్రేడ్‌కు పదోన్నతి లభించింది. ఈ పదోన్నతి గురువారం అనగా 01-01-2026 నుండి అమలులోకి వచ్చినట్లు అధికారిక ఉత్తర్వులు వెలు వడ్డాయి. ఈ సందర్భంగా గురువారం నుంచే జిల్లా ఎస్పీ సెలక్షన్ గ్రేడ్ హోదాలో విధులు నిర్వహిస్తారు. ఈ ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. శంకర్, గద్వాల డిఎస్పీ వై. మొగులయ్య, ఏఆర్ డిఎస్పీ నరేందర్ రావు, ఏవో సతీష్ కుమార్, ఆర్ఐలు వెంకట్,




హరీష్, గద్వాల, అలంపూర్,శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు టంగుటూరి శ్రీను, రవిబాబు, టాటా బాబు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రవి,భరోసా ఎస్సై తారక,ఐటీ సెల్, సైబర్,డిసిఆర్బి, స్పెషల్ బ్రాంచ్, క్లూస్ టీం తదితర విభాగాల అధికారులు, సిబ్బంది, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా కిసాన్ సెల్ అధ్యక్షుడు పర్వత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వెల్దండ జనవరి 01 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో తాలూకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వత్ రెడ్డితో కేక్ కట్ చేయించి, నూతనంగా గెలిచిన సర్పంచ్‌లు, పార్టీ నాయకులు ,కార్యకర్తలు శాలువాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం.. వారు మాట్లాడుతూ.. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, ఉప సర్పంచ్ శ్రీను ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ చల్ల వెంకట్ రెడ్డి, సర్పంచ్‌లు గన్యా నాయక్, సభావాత్ రమేష్ నాయక్ శిరీష వెంకటేష్, అన్వర్ పాషా, కేస మల్ల అనూష ,వార్డు సభ్యులు కిష్టాల్, పార్టీ సీనియర్ నాయకులు ఎండి హామీద్, ఎండి రషీద్, కొయ్యల పుల్లయ్య, నాగేష్ గౌడ్, కదారి శ్రీనివాస్, ఈదులపల్లి శ్రీనివాస్, చందు నాయక్, సక్రునాయక్, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## బీజేపీ నుండి బిఆర్ఎస్‌లోకి మాజీ కౌన్సిలర్ కిషోర్ చేరిక

**మహబూబ్ నగర్ టౌన్ జనవరి 01(జనం సాక్షి):** హైద్రాబాద్ లోని తెలంగాణ భవన్ లో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం ప్రేమ్ నగర్‌కు చెందిన మాజీ కౌన్సిలర్ కిషోర్ కుమార్ బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో బీజేపీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈయనతో పాటు వివిధ పార్టీల నుండి కిరణ్, రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, సుమన్, నర్సింహ, గఫర్, సమీర్, విషు?, వినయ్, హైదర్, రాజు, అనిల్ మరియు తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. పురపాలిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు సమిష్టిగా అందరు కలిసి పనిచేయాలని కేటీఆర్ సూచించారు. మహబూబ్ నగర్ పురపాలికలో మరోమారు గులాబీ జెండా ఎగారావేయాల ని చెప్పారు. ఈ కార్యక్రమంలో మూడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ కేసి నర్సిం హులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజు, మాజీ వైస్ చైర్మన్ తాటి గణేష్, మాజీ కౌన్సిలర్లు మూస నరేందర్, రామ్ లక్ష్మణ్, ప్రభాకర్, ఆంజనేయులు, అల్తాఫ్ హుస్సేన్, పూర?చందర్ తదితరులు ఉన్నారు.

## పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించి, తల్లిదండ్రులకు మంచి పేరు

**నారాయణపేట జిల్లా బ్యూరో జనవరి1(జనం సాక్షి):**

పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించి జిల్లాకు ,పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురా వాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను అన్నారు. గురువారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సందర్శించి విద్యార్థినుల విద్యపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు సిబ్బంది అదనపు కలెక్టర్కు ఘనంగా స్వాగతం పలికి పాఠశాల వివరాలు తెలియజేశారు. పాఠశాలలో పదవ తరగతిలో 75 మంది విద్యార్థులు చదువుతున్నారని ప్రిన్సిపాల్ యాదమ్మ తెలిపారు. అలాగే కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థుల వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో 43 మంది పదవ తరగతి చదువుతున్నారని స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. పదవ తరగతిలో జిల్లా ఉత్తమ ర్యాంక్ సాధించేలా



ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు కష్టపడాలని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల కేజీబీవీ లలో 250 ప్యాడ్స్ 250 బుక్స్, పెన్ ,పెన్సిల్లు విద్యార్థులకు అందజేశారు. ఏవో శ్రీధర్, తాసిల్దారులు, టీచర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతగా గుర్తిస్తేనే ప్రమాదాల నివారణ

రహదారి ప్రమాదాల్లో మృతి చెందే వారే ఎక్కువగా ఉంటుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. రహదారి భద్రతపై చాలామందికి అవగాహన లేకపోవడం, నిర్లక్ష్య డ్రైవింగ్ తో ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఏటా జనవరి నెల మొత్తం వివిధ కార్యక్రమాల ను నిర్వహిస్తోందన్నారు. ప్రజలు రహదారి నియమాలను పాటిస్తూ, సురక్షిత ప్రయాణాలు చేసేందుకు రోడ్డు భద్రత మాసోత్సవాలు దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఇన్చార్జి ఆర్టిఓ కృష్ణారెడ్డి, ఎంవీఐ రాములు, వెంకట్రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

